www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 22 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 318 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







## రానున్న మూడు రోజులు వర్షాలు !



# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం



-చంద్రబాబుతో పంచాయితీ కేసీఆర్ వల్లే..
-పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయనందునే..
-ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనిపించడం లేదా?
-స్థానిక ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లున్న గ్రామాల్లో మేం పోటీ చేస్తాం
-మీరు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామాల్లోనే పోటీ చేస్తారా?
-నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం రేవంత్
-అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం భూమి పూజ
-తొలుత జిల్లాకో పెట్రోల్ బంకు.. తర్వాత నియోజకవర్గానికొకటి..
-మహిళా సంఘాలకు ఏడాదికి రెండు చీరలు: రేవంత్‌రెడ్డి
-మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన నిర్వాకం వల్లే ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణకు పంచాయితీ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తిచేసి ఉంటే ప్రస్తుతం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదన్నారు. నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే... నిధులు కేసీఆర్ తీసుకుపోయి పాలమూరుకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జూరాల నుంచి రూ.16 వేల కోట్లతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేసి రూ.35 వేల కోట్లకు టెండర్లు పిలిస్తే.. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో శ్రీశైలం నుంచి తీసుకున్నారని, ఇప్పుడు అదే పాలమూరుకు శాపంగా మారిందని తెలిపారు. రూ.35 వేల కోట్ల ప్రాజెక్టును రూ.55 వేల కోట్లకు పెంచారని అన్నారు. పాలమూరుకు కేసీఆర్‌ను ఎంపీ చేయడం, గత ఎన్నికల్లో పాలమూరులో 13 సీట్లు గెలిపించడమే తాము చేసిన పాపమా? అని ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మెడికల్, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీలకు





## రూ.3 వేల కోట్లతో.. ఎస్సీ, ఎస్టీలకు
# స్వయం ఉపాధి పథకాలు

### సంక్షేమం కోసం ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం
### వివిధ సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనల భేటీలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ యువతకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.3 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను భట్టి సమీక్షించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలకు ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయలేదన్నారు. ఈ దృష్ట్యా కాంగ్రెస్ సర్కారు హయాంలో ఈ పథకాలను తేవాల్సి ఉందని.. వాటికి సంబంధించిన ప్రణాళికలను



# ఎల్ఆర్ఎస్ ఫీజు నిర్ధారణ!

**ప్రభుత్వ భూమి, జలవనరుల సమీపంలోనివి కాకుండా**
**మిగిలిన దరఖాస్తులన్నింటికీ 'ఆటోమేటిక్ ఫీ జనరేషన్'**
**రుసుము సమాచారం నేరుగా దరఖాస్తుదారులకే!**
**ఒకట్రెండు రోజుల్లో అందుబాటులోకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్**
**నేడు మార్గదర్శకాలు జారీ చేయనున్న సర్కారు**
**ఫీజు వసూళ్లపై సబ్‌రిజిస్ట్రార్లకు సర్క్యులర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తుల పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా మరింత సులభతర విధానాలను అమలు చేయడానికి సర్కారు సిద్ధమైంది. ఇప్పటికే దరఖాస్తుదారులకు ఊరట కల్పించేలా ఉత్తర్వులను సవరించి, ఫీజు రాయితీని ప్రకటించిన ప్రభుత్వం.. దరఖాస్తుల పరిశీలననూ సులభతరం చేసేందుకు సన్నద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ భూములు, జలవనరులకు ఆనుకొని ఉన్న సర్వే నంబర్లకు సంబంధించిన దరఖాస్తులను మినహాయించి.. మిగిలిన వాటన్నింటికీ




# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి

**వెల్లడించిన సిఎండి బలరామ్**
**కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం**
**కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం.**
**కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం**
**జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ .బలరామ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** హైదరాబాద్ , బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు




## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు వ్యవహారంలో
# కీలక పరిణామం




## మరోసారి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ
# ఎన్నిక ఏకగ్రీవం




**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది,

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై, పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు లేని దిక్కుమాలిన పార్టీని నడుపుతున్న కేసీఆర్ కళ్లకు పసిరికలు వచ్చాయని విమర్శించారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 12 నెలల్లోనే చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ.21 వేల కోట్ల రుణమాఫీ.. ఇవన్నీ కనిపించడం లేదన్నారు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

ఆ గ్రామాల్లో పోటీ చేసే దమ్ముందా?

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థులను పోటీలో ఉంచుతుందని, దమ్ముంటే బీఆర్ఎస్ కూడా డబుల్ బెడ్‌రూం ఇళు ఉన్న గ్రామాల్లోనే అభ్యర్థులను పోటీలో నిలపాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని తెలిపారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్‌రూంల పేరుతో ఆశ చూపి మోసం చేసిందని, ఇందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేసుకున్నామని, ఏటా ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు అందజేస్తామని చెప్పారు. అవసరమైతే నియోజకవర్గానికి 5వేల ఇళ్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ధిపై చెబుతామంటే అసెంబ్లీకి రాని కేసీఆర్.. గట్టిగా కొడతానంటున్నారని, కానీ.. కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని సీఎం రేవంత్ హెచ్చరించారు. 'గట్టిగా కొట్టాలంటే ఫుల్ లేదా హాఫ్ కొట్టాలి' అని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌసలలో డ్రగ్స్ పార్టీలు నడుపుతున్న కేటీఆర్‌ను, ఢిల్లీలో లిక్కర్ దందా చేసి తెలంగాణ పరువు తీసిన కవితను, కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ హరీశ్‌రావును గట్టిగా కొట్టాలని, అప్పుడైనా వారికి బుద్ధి వస్తుందని అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజలకు కష్టాలు, వలసలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే పదేళ్లు సీఎంగా ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. 70 ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వ్యక్తిగా తనకు సీఎం పదవి వస్తే.. చేసే ప్రతి పనికీ కేసీఆర్ అడ్డుపడుతూ పాలమూరుపై పగబట్టారని ఆరోపించారు. పరిశ్రమలు రాకుండా, ప్రాజెక్టులు కట్టకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారన్నారు.

అప్పుడు తండ్రికి, తర్వాత కొడుక్కి సహకారం..

ఆనాడు వైఎసఆర్ ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడును 4వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచుతుంటే హరీశ్‌రావు మంత్రిగా ఉండి రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేశారని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించడానికి కేసీఆర్ అనుమతించారని ఆరోపించారు. తర్వాత ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అధికారిక ప్రగతి భవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్టునకు పథకం రచించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు హారతి పట్టించి, ముచ్చుమర్రి నిర్మిస్తే ఒక్కరోజు అడ్డుకోకుండా వీరతిలకం దిద్ది పంచభక్షాలు పెట్టింది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. తొందర్లోనే రాయలసీమ లిఫ్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెలరోజుల్లోనే 300 టీఎంసీలు తరలించుకుపోయేందుకు పునాదులు వేసింది కేసీఆరేనన్నారు. దీనివల్ల పాలమూరు ఎడారిగా మారిందని, ఇక్కడి ప్రాజెక్టులను పడావు పెట్టి అన్యాయం చేశారని మండిపడ్డారు. లగచర్లలో పరిశ్రమలు పెడతామంటే కలెక్టర్‌ను చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. పదేళ్లు తనపై కక్షతో నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టకుండా.. ఇప్పుడు తాము పనులు చేపడితే సర్వేను అడ్డుకుంటున్నారని, సొంత పేపర్‌లో, టీవీలో రాసుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పెట్టి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఇచ్చి కమీషన్లు మింగారని ఆరోపించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే కుప్పకూలిన దిక్కుమాలిన నిర్మాణం అదేనని అన్నారు.

పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..

కేసీఆర్ పదేళ్ల పాలనపై, నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనపై, ప్రజా ప్రభుత్వ 14 నెలల పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానని, ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, కానీ.. ఆయన దోస్తులు బ్యాంకులను రూ.16 లక్షల కోట్లకు కొల్లగొట్టి విదేశాలకు వెళ్లారని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రకటన ప్రకారం తెలంగాణలోనే కోటి ఉద్యోగాలు రావాలని, మరి ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెస్తే 16 నెలలు రైతులు ఢిల్లీని దిగ్బంధించడంతో జాతికి క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చిందన్నారు. వందేళ్ల నుంచి కులగణన జరగలేదని, తాను సీఎం అయ్యాక కులగణన చేసి ఎవరి వాటా ఎంతో తేల్చామని, 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పీటముడిని పరిష్కరించామని చెప్పారు. కాగా, మెడికల్ కళాశాలకు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారికి సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలవుతోందని, చెప్పిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ నాలుగేళ్లే కాదు.. వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెసదేనని అన్నారు. కులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి కులగణన చేశామన్నారు.

ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం

కొడంగల్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో ఎల్లమ్మ తల్లిని సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి జాతర జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి శుక్రవారం నారాయణపేట పర్యటనకు వెళ్తూ అమ్మవారిని దర్శించుకొని, పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, మల్టీ జోన్-2 ఐజీపీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ సత్యనారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

నేడు బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన కోసం బిల్లులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యలో శనివారం పార్టీ బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు ప్రజాభవన్‌లో జరిగే సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో పాటు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్‌ను 42శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం లభించాక 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా, ఆదివారం జరగాల్సిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడింది.

మహిళలతోనే ఆరోగ్య సమాజం

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోందని చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం మహిళలతో ముఖాముఖిలో సీఎం మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను పెట్టుకున్నామన్నారు. త్వరలో మొదటి దశలో జిల్లాకో పెట్రోల్ బంకు, తర్వాత నియోజకవర్గానికి ఒకటి నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పావలా వడ్డీ, జీరో వడ్డీ రుణాలు, వ్యాపార నైపుణ్యాలు పెంపొందిస్తున్నామని చెప్పారు. గతంలో పెద్ద సంస్థలు బస్సులు కొని ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేవని, ఇప్పుడు మహిళా సంఘాలు 600 బస్సులను ఆర్టీసీలో నడిపిస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలకు ఏడాదికి రెండు నాణ్యమైన చీరలు రూ.వెయ్యి కోట్లతో అందిస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు ఇస్తానని, నిర్వహణ చూసుకోవాలని సూచించారు

# ఎల్ఆర్ఎస్ ఫీజు నిర్ధారణ!

ఒకేసారి రుసుమును నిర్ధారించనుంది. ఇందుకోసం ఒకట్రెండు రోజుల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. దీనిపై మరింత స్పష్టత ఇస్తూ శనివారం మార్గదర్శకాలు విడుదల చేయనుంది. ఎల్ఆర్ఎసపై కొన్ని సవరణలు చేస్తూ ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులిచ్చింది. వాటికి అనుబంధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను సులభతరం చేస్తూ మార్గదర్శకాలను జారీ చేయనుంది. ముఖ్యంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌కు 200 మీటర్ల దూరంలో ఉండే ప్లాట్ల విషయంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మునిసిపల్ సంయుక్త విచారణ నుంచి మినహాయింపు ఇవ్వడంబీ ప్రభుత్వ భూములను ఆనుకొని లేని సర్వే నంబర్లలో వేసిన లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు పెట్టిన దరఖాస్తుల విషయంలో కూడా సంయుక్త విచారణ అవసరం లేకుండా మార్పులు చేపట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 25.68 లక్షల దరఖాస్తుల్లో జలవనరులు, ప్రభుత్వ భూముల సమీపంలో ఉండే వాటిని మినహాయించి మిగిలిన అన్ని దరఖాస్తులకు ఒకేసారి రుసుము ఖరారు చేసేలా 'ఆటోమేటిక్ ఫీ జనరేషన్' విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. రుసుమును నిర్ధారించి, నేరుగా దరఖాస్తుదారునికి సమాచారం పంపేలా సాఫ్ట్‌వేర్‌ను వినియోగించనున్నారు. రుసుము చెల్లించే సమయంలో అవసరమైన పత్రాలను పరిశీలించి, తదుపరి చర్యలు తీసుకునేలా మార్పులు చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 13,300 అనధికారిక లేఅవుట్లు ఉన్నాయని, వీటిలో 6 లక్షలకు పైగా అమ్ముడవని ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనధికారిక ప్లాట్లు కలిగి, క్రమబద్ధీకరణకు వ్యక్తిగత దరఖాస్తులు పెట్టిన వారు కూడా లక్షల్లో ఉన్నారు. ఇక జగిత్యాల, అచ్చంపేట, నారాయణపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, అనపర్తి, మంచిర్యాల, సిద్దిపేట వంటి ప్రాంతాల్లో లేఅవుట్లు వేసినా 90 శాతం మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకోలేదని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇలా మారుమూల ప్రాంతాల్లోని లేఅవుట్లలో కొనుగోలు చేసిన వారు.. ఆ స్థలాన్ని ఒక పెట్టుబడిగా చూసుకుంటారని, వివిధ అవసరాల కోసం దాన్ని వినియోగించుకునేవారే ఎక్కువ మంది ఉన్నారని పురపాలక అధికారులు చెబుతున్నారు. రుసుములు చెల్లించి లేఅవుట్ క్రమబద్ధీకరణ పొందాలనే ఆలోచన చాలా మందికి ఉండదంటున్నారు. అవసరమైనప్పుడు ఫీజు చెల్లించవచ్చని లేదా అమ్మేస్తే కొనుక్కున్నవాళ్లు చూసుకుంటారన్న ఆలోచనతో ఎక్కువమంది ఉంటారని అంటున్నారు. కాగా, తాజా ఉత్తర్వుల నేపథ్యంలో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని, క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులు స్పందిస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఫీజు వసూళ్లపై సబ్‌రిజిస్ట్రార్లకు సర్క్యులర్

ప్రభుత్వం ఇచ్చిన జీవో 28 ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్‌సైట్ ఫీజు రాయితీ ద్వారా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉంది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల నుంచి ఎంత రుసుము వసూలు చేయాలి? ఏ ఫీజులో రాయితీ ఇవ్వాలి? వంటి అంశాలపై స్పష్టతనిస్తూ శనివారం ఎస్ఆర్‌వోలకు సర్క్యులర్ జారీ చేయనున్నట్లు తెలిసింది.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి

అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పొరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

### రూ.3 వేల కోట్లతో.. ఎస్సీ, ఎస్టీలకు

# స్వయం ఉపాధి పథకాలు

వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అద్దెలు, డైట్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను అధికారులు ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు క్లియర్ చేయించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు నిరంతరం తనిఖీ చేసేలా సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర పథకాల యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించి, నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఆరోగ్య, జీవిత బీమా: భట్టి

జర్నలిస్టులకు ఆరోగ్య బీమా కల్పించడంతోపాటు జీవిత బీమా కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున.. దానిపై ఎలా ముందుకు వెళ్లాలన్నదీ ఆలోచిస్తున్నామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(హెచ్‌యూజే)-2025 డైరీని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను యూనియన్ ప్రతినిధులు భట్టి దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని జర్నలిస్టులకు భట్టి హామీ ఇచ్చారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.అరుణ్, జగదీష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేతలు దండా రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు వ్యవహారంలో

# కీలక పరిణామం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని భూపాలపల్లి కోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌ను కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ఈరోజు (శుక్రవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని గతంలో భూపాలపల్లి కోర్ట్‌లో హత్యకు గురైన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి ప్రైవేటు పిటిషన్ చేశారు. ఈ కేసులో కేసీఆర్‌తో పాటు హరీష్ రావు, మెగా కృష్ణా రెడ్డి, మిగిలిన ప్రతివాదులకు భూపాలపల్లి జిల్లా కోర్ట్ నోటీసులు ఇచ్చింది. వ్యక్తిగతంగా విచారణకు రావాల్సిందిగా జూలై 10, 2024 నోటీసులు ఇచ్చింది భూపాలపల్లి కోర్టు.

కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను క్వాష్ చేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఫిర్యాదుదారుడు రాజలింగమూర్తి చనిపోయాడు కాబట్టి కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలు ఎత్తివేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది కోరారు. ఫిర్యాదుదారుడు హత్యకు గురైనట్లు న్యూస్‌లో చూశామని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారుడు చనిపోయిన తరువాత కేసు విచారణ అర్హత ఉండదు కదా అని న్యాయస్థానం పేర్కొంది. ఫిర్యాదుదారుడు చనిపోయినా కూడా కేసును కొనసాగించవచ్చని పీపీ వాదనలు వినిపించారు.

ఇందులో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, కొంత గడువు ఇస్తే సుప్రీంకోర్టు జెడ్జిమెంట్‌ను న్యాయస్థానం ముందు పెడతామని పీపీ తెలిపారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో ఇరువరి వాదనలు విన్న తరువాత కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది అనేదానిపై సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## రానున్న మూడు రోజులు వర్షాలు !

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. అయితే, వాతావరణ కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. నిన్న (గురువారం) సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడి.. హైదరాబాద్ శివారుల్లో వర్షం కురిసింది. ఈ క్రమంలో రానున్న రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

### మరోసారి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ

# ఎన్నిక ఏకగ్రీవం

కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.

బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా.... అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు.

కాగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

## బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్ సీజ్

హైదరాబాద్: బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్ ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్

హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు.

హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం..

# మాతృభాష అమ్మలాంటిది

**మాతృభాషా దినోత్సవంలో నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు**

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 21/అక్షరం న్యూస్:

మాతృభాష అమ్మలాంటిదని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏరువ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. మాతృభాష మన సంస్కృతికి నాంది లాంటిదని దాని పరిరక్షణ మన బాధ్యతగా భావించాలన్నారు. చిన్నారులకు ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే విద్యా బోధన అందించాలని సందేశాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ భాషను ప్రేమించి దాని అభివృద్ధి చేసేందుకు పనిచేయాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ అనిత మాట్లాడుతూ.. మాతృభాష దినోత్సవాన్ని అంగన్వాడీ కేంద్రంలో నవ యువ యూత్ క్లబ్ ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. తమ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాతృభాష గొప్పతనాన్ని పిల్లలకు తెలియపరచినందుకు ఆమె వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వి మల్లేష్, హెల్పర్ సంగీత, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**
ఖమ్మం పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. శుక్రవారం ఉదయం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డీ. యోగ నందిని (17) అనే విద్యార్థిని కాలేజీ హాస్టల్‌లోని తన గదిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఉదయం 6.30 గంటలకు గమనించిన తోటి విద్యార్థులు.. సిబ్బందికి వెల్లడించారు.

దీంతో ఆమెను పట్టణంలో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వంద పడకల హాస్పిటల్ పనులు ..

**పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..**
**వైరా నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక 100 పడకల ఆసుపత్రిని..**
**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వేగవంతమైన 100 పడకల ఆసుపత్రి పనులు ..**







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 21 (అక్షరంన్యూస్)
యుద్ధ ప్రాతిపదికన వంద పడకల హాస్పిటల్ పనులు ..పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.. వైరా నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక 100 పడకల ఆసుపత్రిని..
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వేగవంతమైన
100 పడకల ఆసుపత్రి పనులు ..
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, ధరావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలునిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ %జు%. లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించినఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కణ



**వరంగల్ జిల్లా /సంగెం మండలం /అక్షరం న్యూస్ :**
మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాళ పోస్టర్ ఆవిష్కరించిన దేవస్థాన కమిటీచైర్మెన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ కందగట్ల నరహరి మాట్లాడుతూ సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం 23-02-2025 నుండి మహా శివరాత్రి బ్రహ్మోస్తవాలు ప్రారంభం అవుతు 27-02-2025 వరకు గురువారం వరకు కార్యక్రమములు నిర్వేంచబడును.మహాశివరాత్రి బుధవారం 26-02-2025 రాత్రి 1-15 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం జరుగుతుంది.అనంతరం సాయంత్రం 8గంటలకు శివాలయం దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వేంచబడును అని అన్నాడు.ఈ కార్యక్రమం లో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఆగపాటి రాజు (ఏ పి ఆర్ ), స్థానిక పూజారి అప్పే నాగార్జున శర్మ, మెట్టిపెల్లి రమేష్, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, మాజీ ఎం పి టి సి మెట్టిపెల్లి మల్లయ్య, కోడూరి సధయ్య,మునుకుట్ల కోటేశ్వర్,కక్కెర్ల శరత్,మెట్టిపెల్లి శేఖర్, మునుకుంట్ల మోహన్, పులి సాంబాయ్య, ఇప్పకాయల మనోహర్, లవ్ కుమార్, గుండేటి రాజు, నల్లతీగల రవి,ఉండిలా మల్లికార్జున్,అప్పాల కవిత,ఆగపాటి రామకృష్ణ, మెట్టిపల్లి సునీల్, గుండేటి సునీల్,తాటికొండ శ్రవణ్, తాటికొండ సాయి,గుండేటి రాజేష్,ఎం డి రియాజ్ పాషా,గుండేటి ప్రశాంత్,మహంకాళి మొగిలి,గుండేటి మొగిలి,నమ్మిండ్ల ఏలీయా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన న్యాయమూర్తి సిహెచ్ పంచాక్షరి



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 21/అక్షరం న్యూస్:**
కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా డబ్బులు సమయం వృధా చేసుకోకుండా కేసులను పరిష్కరించవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి స్పష్టం చేశారు. శుక్రవారం అత్తాపూర్ వాసుదేవా రెడ్డినగర్ కాలనీలో నూతనంగా నాంపల్లి శ్రీకాంత్, శంకర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మీడియేషన్ సెంటర్ ను అత్తాపూర్లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ వేదిక అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లో అనుసరించాల అనుసరించాల్సిన విధివిధానాలపై మూడు రోజులపాటు శిక్షణ పొందిన 15 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏవో సీనియర్ జడ్జి కళార్చన, రంగారెడ్డి జిల్లా డిఎల్ఎస్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి, ఇతర జిల్లాల న్యాయమూర్తులు, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై, ట్రైనింగ్ పొందిన మీడియేషన్ సెంటర్ సభ్యులు రామారావు, సురేష్ లతో పాటు ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 న జరగబోయే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కళ్యాణ మహొత్సవానికి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించిన..ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 21 (అక్షరంన్యూస్)**
వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం
పరిసర ప్రాంతాల్లో రేపు జరగబోయే మహాశివరాత్రి జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా జరగాలని అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆ యొక్క పనులు యుద్ధ ప్రాతిపదికన జాతర కల్లా పూర్తి చేయాలని ఆ పనులను పరిశీలిస్తున్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు,
దొడ్డ పుల్లయ్య, వడ్డే నారాయణరావు, సూరంపల్లి రామారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, నూతి బాబు, మల్లు రామకృష్ణ, పెద్దపోలు లక్ష్మయ్య, ధరావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....



# పంట చేనులో క్షుద్ర పూజల కలకలం రేపింది ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 21 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజల కలకలం రేపింది . దీంతో స్థానిక రైతులు భయబ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట చేనులో పూజలు నిర్వహించి భూమిలో పాతిపెట్టారని దీంతో భయబ్రాంతులకు గురయ్యామని రైతుల తెలిపారు. ఇందిరమ్మ కాలనీ పక్కన ఉన్న ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారని అన్నారు. సంఘట పై విచారణ చేపట్టాలని స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి భూమిలో పాతిపెట్టిన రుద్ర పూజలకు వాడిన వస్తువులను తీసివేశారు.

# రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

**రాత్రి సమయాల్లో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ప్రజల ఆందోళన**
**చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 21/అక్షరం న్యూస్:**
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గండిపేట్ ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభం స్థానికంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. ఎప్పుడు విద్యుత్ స్తంభం ఏ ప్రమాదానికి కారణం అవుతుందో తెలియక సతమతం అవుతున్నారు. గండిపేటలో రోడ్డుపై ఈ స్థంభం ఉండడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుని ఎవరు గాయాలకు గురవుతారో, ప్రాణాలను కోల్పోతారో అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వివరాల ప్రకారం.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభం ఉంది. ఈ విద్యుత్ స్తంభం కారణంగా రాత్రి సమయాలలో ప్రమాదాలు చోటుచేసుకుని చాలామంది ప్రజలు ప్రయాణికులు గాయాల బారిన పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. దీంతోపాటు కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోయే పరిస్థితులు ఎదురవుతున్నట్లు వివరించారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరోచోట ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చొరవ చూపాలని కోరుతున్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)**

బూర్గంపాడు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వస్తే గృహంలో ప్రతి మరుగుదొడ్లను పరిశీలించి ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. వసతి గృహంలో విద్యార్థులు నిద్రించేందుకు ఏర్పాటుచేసిన బెడ్స్ ను పరిశీలించి ఇంతమంది విద్యార్థులు నిద్రించడానికి ఈ బెడ్లు ఎలా సరిపోతాయి, మిగిలిన వారు క్రింద పడుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులను గణితంలో పలు ప్రశ్నలు అడిగి బోర్డు మీద రాయించారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని,
మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా....
## ముఖ్య మంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:**

రఘునాథపల్లి మండలంలో ని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ధోనికల నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 1లక్ష రూపాయల ఎల్ఓసి ని హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్ కు భవిత కేంద్రాలు తోడ్పాటు



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.

ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఐటిఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

**ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలి**

**ఎస్పీ రోహిత్ రాజు**






**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు సబ్ డివిజన్ లోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అక్కడ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సై రతీష్, టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం



**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)**

గిరిజన విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట, రేగుబల్లి-2, ఏజిహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు వాటికి సంబంధించిన కృత్యాలు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకములోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలని అన్నారు. వేదిక్ మ్యాథ్స్ తరగతిని పరిశీలించారు. గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మాథ్స్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని పిల్లలు క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికిపోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. రామచంద్రుని పేట ఏజిహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి పిల్లలతో వేదిక మ్యాథ్స్ సంబంధించిన సారాంశాలను పిల్లల చేత చేయించి, తరగతి గదిలో పిల్లలతో కూర్చొని వేదిక్ మ్యాథ్స్ సబ్జెక్ట్ ను బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించి పిల్లల చేత దానికి సంబంధించిన సారాంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫిజిక్స్ ల్యాబ్ బయో సైన్స్ ల్యాబ్ పరిశీలించి అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తామని అన్నారు. రేగుబల్లి-2 ఏ జి హెచ్ ఎస్ పాఠశాలకు త్రీఫేస్ కరెంటు మరియు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఏమైనా మైనర్ రిపేర్ లో ఉంటే తప్పకుండా చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు , రేగుబల్లి-2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు హాలులో దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)**

కోర్టు హాలు లోకి అక్రమంగా ప్రవేశించి దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... 2017 ఫిబ్రవరి 28 న కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసుల కాల్ వర్క్ నిర్వహించిచుండగా, అట్టి సమయంలో పాల్వంచ వెంకటేశ్వర కాలనీ చెందిన కొడాలి నర్మదా కోర్టు హాలు లోకి ఒకేసారి దూసుకు వచ్చి%శీ%ది.. ఆ సమయంలో వాయిదాకు హాజరైన పాల్వంచ మండలం ఇల్లందుల పాడుకు చెందిన గుగులోత్ మాన్సింగ్ ను కోర్టులో జడ్జి ముందే మాన్సింగ్ పైకి వెళ్లి దాడి చేసి అతని గల్లా పట్టుకొని బూతులు తిడితూ చేతులతో కొట్టుచుండగా కోర్టులో ఉన్న పలువురు న్యాయవాదులు నర్మద నుండి మాన్సింగును విడిపించారు. ఈ విషయమైఅప్పటి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు కోర్ట్ సూపరింటెండెంట్ రషీద్ అలీ ఖాన్ ను ఆదేశించగా 2017 మార్చి ఒకటో తేదీన రషీద్ అలీ ఖాన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించారు. నిందితురాలైన కొడాలి నార్మదపై నేరం రుజువు కావడం తో ఐపిసి లోని వివిధ సెక్షన్ల క్రింద ( ఏడాదిన్నర ) జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏపిపి గాదె నాగలక్ష్మి నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్, లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని,కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్) దొ%శీ%తోజు కామేష్ లు సహకరించారు.

# ఖమ్మం జిల్లా లో 65 కోట్ల రూపాయలు పెండింగ్ ధాన్యం బోనస్ వెంటనే విడుదల చేయాలి..రైతులు నిరసన ..



## రైతు భరోసా గందరగోళం తొలిగించాలి.. రుణమాఫీ పూర్తి చేయాలి.. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 21 (అక్షరంన్యూస్)**

వైరా:- ఖమ్మం జిల్లాలో పెండింగ్ లో ఉన్న 65 కోట్ల రూపాయలు ధాన్యం బోనస్ విడుదల చేయాలి అని, రైతు భరోసా లో రైతుల్లో నెలకొన్న గందరగోళం తొలిగించాలి అని, రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు నిరసన తెలిపి తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి సన్న ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలకు జమ కావడం లేదు అన్నారు, ఖమ్మం జిల్లా లో 23,244 మంది రైతులకు 64 కోట్ల,41 లక్షల 83 వేల,400 రూపాయలు వైరా మండలం లో 3,115మంది రైతులకు 9 కోట్ల 45 కోట్ల రూపాయిలు పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో రైతులు రోజు బ్యాంకు లు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల లోపు పూర్తి అయింది అని రాష్ట్ర మంత్రులు పదే,పదే ప్రకటనలు చేస్తున్నారు అని రైతులు బ్యాంకు ఎకౌంటు లకు ఎకరం ఉంటే ఒక కుంట కు రెండు ఎకరాల ఉంటే రెండు కుంటలకు మాత్రం రైతు భరోసా జమ అయినట్లు వాపోతున్నారు, తమ భూమి విస్తీర్ణం అసలు ప్రభుత్వ రికార్డుల్లో ఉందో లేదో తెలుసుకోవడం కోసం రైతులు రెవెన్యూ, వ్యవసాయ శాఖ కార్యాలయాల కు వెళ్ళి అధికారులు ను సంప్రదించిన సమాధానం చెప్పే పరిస్థితి లేదు అన్నారు, రెండు లక్షల రూపాయలు లోపు అప్పు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు రుణమాఫీ ఊసే లేదు అన్నారు , రైతులకు ప్రభుత్వం ప్రకటించిన నగదు బదిలీ పథకాలు అని అమలు లో స్పష్టత కోరబడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం బోనస్, రైతు భరోసా,

రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,వైరా మండల అధ్యక్షులు మేడా శరబంధి, తోట నాగేశ్వరరావు,పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,

సంక్రాంతి నర్సయ్య,పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు,అమరనేని కృష్ణ,మచ్చా కృష్ణ మూర్తి, గాలి శివ,ద్రొణాదుల నాగేశ్వరరావు, నూకల వెంకటేశ్వరరావు, రాధా,గరిడేపల్లి సుబ్బారావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు , మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీ కి పాలభిషేకం .

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21( అక్షరంన్యూస్)**

ఖమ్మం : టిసివి ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు ఖమ్మం రూరల్ లో ఖమ్మం బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశములో బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీ కి పాలభిషేకం చేసి సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు . గత ఎనిమిది సంవత్సరాలు గా రియల్ ఎస్టేట్ కుంటుపడింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను చాలా ఇబ్బందులక పాలు చేసింది అలాగే నిర్మాణరంగం వారు ఇబ్బందులు పడ్డారని అన్నారు . ఇలాంటి సమయం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్న ఎన్నికల ముందు రోజు మాకు ఇచ్చిన మాటకు ఈరోజు రియల్ ఎస్టేట్ కు జీవం పోశారు . అంతమాత్రమే కాదు 25 శాతం రిబేటు తో రెగ్యులర్ చేసుకుంటానికి అవకాశం ఇచ్చారు . 2020 ఆగస్టు 28 వరకు రిజిస్ట్రేషన్ అయ్యిన ప్లాట్ లు ఎల్ఆర్ఎస్ కింద రెగ్యులర్ చేసుకోమని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ చేయద్దు అని మెమో రూపేణ ఆపి సుప్రీం కోర్టుకు వెళ్లింది ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసింది . బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రూపేణా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 25 లక్షల అప్లికేషన్ ద్వారా నాటి మంత్రి కేటీఆర్ 1200 కోట్లు వసూలు చేశారు . బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ద్వారా మేము రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే ఒక మెమో విడుదల చేసింది . ఆపమని మా బిల్డర్స్ అసోసియేషన్ హైకోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకుంటే వాళ్ళు సుప్రీంకోర్టు కు వెళ్లి ఆపారు . మా ఇబ్బందుల ను గుర్తించిన శ్రీన్నకు ఈ రోజు పాలాభిషేకం చేసాము . అలాగే సీఎం రేవంత్ రెడ్డి కి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ , గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ , క్రెడాయ్ అద్యక్షులు బండి జయకిశోర్ , కలీల్ బాయ్ , లక్మణ్ నాయక్ , ఎస్.కె ఖాసీం , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నుంచి బానోతు సత్యనారాయణ , రియల్ ఎస్టేట్ మరియు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు



# యశోదా"లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో గుండె జబ్బులకు చికిత్స..

## కరోనరీ యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్ధతులు.. పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్జిడి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు.. 64 సంవత్సరాల వయోవృద్ధురాలకు అరుదైన గుండె ఆపరేషన్ తో సంపూర్ణ ఆరోగ్యం.. హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన గుండె జబ్బులకు చికిత్స అందిస్తున్నామని, 64 సంవత్సరాల వయోవృద్ధురాలకు అరుదైన గుండె ఆపరేషన్ తో ప్రాణాపాయ స్థితి నుండి సంపూర్ణ ఆరోగ్యం అందించగలిగామని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ.. ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు. జూలై 2, 2023న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది. అరుదైన గుండె ఆపరేషన్ చికిత్సచేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు. గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచస్థాయి ప్రమాణాలు, వైద్య సదుపా యాలతో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, వైద్యం నిమిత్తం హైదరాబాద్, చైన్నై, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని.. హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో 17 ఏండ్లు గా కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ... ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముం దు కెళ్తున్నానని అన్నారు. గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు కరోనరీ యాంజి యోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంప్లెక్స్ యాంజి యోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయివలె ఉన్నచోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్, ఇంట్రావెస్క్యూలార్ లిత్రెప్సి వంటి పద్ధతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి, లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి. పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్జిడి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు. రాబోవు కాలంలో ఇదేవిధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు. ప్రభుత్వం కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.




# నేత్రపర్వంగా మడేలేశ్వర స్వామి సీతాలా దేవి కళ్యాణోత్సవం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -21(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రము లో శ్రీ మడేలేశ్వర దేవాలయంలో మారుకొలుపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేద పండితులు హరిష్ శర్మ ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అభిషేకము, అర్చనతోపాటు శ్రీ మాడలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నేతపర్వంగా నిర్వహించారు. రజక సంఘము కుటుంబ సభ్యులు మహిళలు భారీగా తరలివచ్చి దేవతామూర్తలకు మంగళ హారతులతో నీరజనం పలికారు , గ్రామంలో పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. రజక సంఘము అధ్యక్షులు మిడిదొడ్డి శరయ్య, ఉపాధ్యక్షులు దీటి సత్తయ్య కోశాధికారి దీటి బాలయ్య, నాయకులు దీటి నర్సిములు కార్యక్రమాల ఏర్పాట్లు నిర్వహించారు. ఈ ఉత్సవాలను క్షేత్రస్థాయిలో టెస్కాపబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రముఖులు సందర్శించారు.

# కాటేపల్లి సరస్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాప మురళీకృష్ణ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 21 (అక్షరంన్యూస్)**

వైరా సాయిబాబా మందిరంలో కాటేపల్లి రామకృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి దశదిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అనారోగ్యంతో మృతి చెందిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు గజ్జల కృష్ణమూర్తి కాటేపల్లి నవీన్ కాటేపల్లి కిరణ్ కాటేపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా....

## ముఖ్య మంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:**

రఘునాథపల్లి మండలంలో ని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ధోనికల నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 1లక్ష రూపాయల ఎల్ఓసి ని హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 23న సీతారాముల కళ్యాణం..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 21 (అక్షరంన్యూస్)**

వైరాలోని చెరువు అలుగులు వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి 23వ తారీకు ఆదివారం రోజున ఉదయం పదిన్నర గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. అలుగులు వద్ద కొలువుదీరిన దాసాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 7 గంటలకు పంచామృతములతో అభిషేకములు అష్టోత్తర పూజలు 9 గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం 12 గంటలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు కావున భక్తులు ఎల్లరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారామచంద్రస్వామి ఆశీస్సులు పొంది స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## విద్యార్థులకు కొండంత అండ భరోసా




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విద్యార్థులకు కొండంత అండ భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నసీమా ఆధ్వర్యంలో అంతర్గా మండలం కుందనపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బెల్టులు, స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మంచి నడవడిక, సంస్కారం కలిగి ఉండాలని, భవిష్యత్తులో మంచి మంచి ఉన్నతమైన స్థానాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందించడం భరోసా ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామసేవ సమితి అధ్యక్షురాలు చంద్రకళ, ఆర్కే గ్రూప్ డైరెక్టర్ ప్రవీణ్, పాఠశాల హెచ్ఎం లింగమూర్తి, పాఠశాల సిబ్బంది శారద, రవి, రాణి, సత్యనారాయణ, మాధవి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో తల్లాడలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కి ఘన స్వాగతం...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటీ సుధాకర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన తల్లాడ బిజెపి శ్రేణులు.. ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నలగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం పర్యటన లో తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి కి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తో సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.అదేవిధంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలతో కృషి చేయాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గం కన్వీనర్ నున్న రవి, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, గోలమందలు నరేష్, నున్నపనేని శారద, ఆపత్తి వెంకట రామారావు, సంగీతం సాయి చందు, మల్లెడు, వెంకటేశ్వర్లు చల్లా నరసింహారావు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, కామేపల్లి వీరయ్య, వీరేందర్, వేము అశోక్, ఉదయగిరి రామారావు, వేమిరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీ. శే. చిన్నారి చిత్తారు గీతాన్ష్ కు మెతుకు వేయు కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**

పుచ్చకాయల కృష్ణ మనవడు చి. గీతాన్ష్ ఐదు రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆ చిన్నారికి శుక్రవారం మెతుకు వేయు కార్యక్రమం వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తార సింహాద్రి యాదవ్ పాల్గొని చి. గీతాన్ష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్నపసి వయసులోనే కేవలం నాలుగేళ్ల ప్రాయంలో దురదృష్టవశాత్తు నూరేళ్లు నిండటం చాలా దురదృష్టకరమని, కుటుంబం యొక్క బాధ చాలా విషాదకరమని, ఆ లోటును ఎవరు పూడ్చలేరని విచారం వ్యక్తం చేశారు. కల్లాకపటం తెలియని ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు చిట్టెమ్మ, పుచ్చకాయల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పుచ్చకాయల కోటయ్య పురం అంజన్ కుమార్, మూడుముంతల గంగరాజు బండారు ప్రభాకర్ సిరిపరపు ప్రభాకర్, శీలం పుల్లయ్య, సింగం వెంకన్న మరియు యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి పన్నులు చెల్లించండి అభివృద్ధికి తోడ్పపాటు ఇవ్వండి: కమీషనర్ చింతా వేణు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 21 (అక్షరంన్యూస్)**

మున్సిపాలిటీలో పనులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను వైరా మున్సిపల్ కమిషనర్ చింత వేణు కోరారు, శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని మదిర రోడ్ లో డోర్ టు డోర్ పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ చింతా వేణు పలు షాపుల నిర్వాహులతో మాట్లాడి మున్సిపాలిటీ పనులు కట్టించారు. ఈ సందర్భంగా కమిషనర్ చింత వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించ వలసిన పన్నులను సకాలంలో చెల్లించి మీ అందరూ చేయూతతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందరూ కలిస్తేనే అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు .ఇప్పటికే పలు వార్డులలో మున్సిపల్ సిబ్బంది పన్నులు వసూళ్లకు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఇంటింటికి పన్నుల కార్యక్రమంలో భాగంగా వచ్చిన మున్సిపల్ అధికారులకు పన్నులు

# ఋణం తీర్చుకోలేనిది

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి**

**సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు**

**సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి**

**వత్సవాయి రవి**

**శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం.**



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్**

ఎల్ఆర్ ఎస్ ను ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం ) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ స్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు . సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతేకాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం కోసం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలు రియల్, ఎస్టేట్ వ్యాపారులు ఎదురుచూస్తున్నారు.

గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల వ్యాపార కాలం వృధా ప్రయాసగా మారిందని వాపొయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిసొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహొత్తర కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ్ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, గాలి నారాయణ,తోట వెంకటేశ్వర్లు, ,బాబురావు, జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ, ప్రశాంత్, శ్రీనివాసరావు, మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్, రవి కుమార్, కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# తల్లాడ లో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి తల్లాడ 21 (అక్షరంన్యూస్)**



భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు కర్ణాటక సహించార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా తల్లాడకు విచ్చేసిన సందర్భంగా రైతుల తరపున రైతాంగ సమస్యలపై తల్లాడ మండల భాజపా నాయకులు స్థానిక రైతులతో కలిసి వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని హామీలు ఇచ్చి నెరవేరలేని పరిస్థితిలో అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట కట్టుకున్న ఏకైక ప్రభుత్వం ఇదే అని అన్నారు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కనీసం రైతుల వ్యవహారం పట్టించుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు తల్లాడ లో రైతులకు సిరిపురం మేజర్ లో వారబందీ విధానాన్ని పెట్టి టేలాండ్ భూములకు నీరు అందకపోతే సాగునీటిని కూడా ఇచ్చే పరిస్థితిలో లేరని అన్నారు వారు అన్నట్టుగా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని బోనస్ రైతు భరోసా కూడా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిన ఏకైక ప్రభుత్వం ఇదే అన్నారు పైగా మంత్రులు ప్రెస్మీట్లు పెట్టి మేము రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని రైతు భరోసా ఇచ్చామని బోనస్ ఇచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గుచేటుగా ఉందన్నారు. కాబట్టి తక్షణమే రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని రైతు భరోసా రుణమాఫీ బోనస్ నువెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఉద్యోగ కల్పన చేస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అధికారాన్ని అనుభవిస్తున్నారన్నారు. పేదలకు ఇంతవరకు ఇండ్ల ఊసే లేదన్నారు కేంద్ర ప్రభుత్వం పేదలకు గృహాలు ఇస్తానన్న వాటిని ఉపయోగించే స్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను అపహాస్యం చేస్తున్నారన్నారు. ప్రజలకు వారు అన్నట్లు ఎన్నికల్లో చెప్పినట్లుగా చేయకపోతే ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలకు చేరువై ప్రజల తో పాటు పోరాటం చేసి సాధిస్తామని చెప్పారు. రాపోయే స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ అభ్యర్థులు బిజెపి అభ్యర్థులు గెలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి సమక్షంలో సమ్మెట రాంబాబు గౌడ్ పలువురు తల్లాడ వాసులు భాజపాలో చేరినారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ ప్రతాప్ ఇవి రమేష్ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లారావు యాదవ్,మండల అధ్యక్షుడు చల్లా నాగులు నాయకులు ఆపతి వెంకట రామారావు నున్న రవి, నెల్లూరు కోటేశ్వరరావు, విజయ రాజ్ దార్ల శంకర్ గౌడ్ కొవ్వూరి నాగేశ్వరరావు బాలాజీ నాయక్ గాద కృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు నన్నపనేని శారద పెరిక కిరణ్ తమ్మిశెట్టి కృష్ణ చల్ల నరేష్ సుధాకర్ సాయిచంద్ రాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

**మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు .. జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర..**

**వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.. తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**



ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి : వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమం కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం చేపట్టి కమాన్ పూర్ సపోస్ట్ ఆఫీసు వద్ద పోస్ట్ కార్డులను పోస్ట్మాస్టర్ చిరంజీవికి అప్పగించి ముఖ్యమంత్రి అడ్రస్ పై పంపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు 250 గజాల స్థలము అలాగే గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఉద్యమకారులకు నామినేట్ పదవులు ఇవ్వాలని అలాగే ప్రతి ఒక్క ఉద్యమకారునికి పెన్షన్ ఇవ్వాలని స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కళాధర్ రెడ్డి కమాన్పూర్ మండల శాఖ అధ్యక్షుడు మట్ట రాజయ్య కమాన్ పూర్ మండల ఉపాధ్యక్షుడు దాసరి రామస్వామి, పొన్నగంటి రాయనరసు ,అన్నమైన భూమయ్య, గుండ్రాతి మల్లయ్య, దండేపల్లి రాజయ్య, సాగి అజిత్, రావ్ ,మట్ట రాధా ,పంతకాని రవి, గుర్రం శంకర్, కొలిపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు సైకిళ్లు పంపిణీ

## ఎస్సై శ్రీనివాస్ రావు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో సిందనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మూలగుండం రామకృష్ణ ఉప్పల క్యాంపు నుండి ఉప్పల గ్రామానికి రోజు స్కూల్ కి నడుచుకుంటూ వెళుతున్న స్కూలు పిల్లలను చూసి మానవతా దృక్పథంతో 16 మందికి స్కూల్ పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజ ఎస్సై శ్రీనివాస్ రావు, ఎంఈఓ డి. రాములు, ఉప్పల్ జిహెచ్ఎంసి హెడ్మాస్టర్ బలరాం, సిందనూరు మాజీ సర్పంచ్ నాయుడు నరసింహులు, సత్య రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, భీమన్న అంజన్న, వెంకటేశు బాబు, ఏక్లాస్ పురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, తిమ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కర్రన్న, మాజీ ఎంపిటిసి కృపానందం, లాల్ గౌడు, మహేష్, వీరబాబు, అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది.

## తల్లి పాలలాంటి స్వచ్ఛమైనది మాతృభాష



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:**

తల్లిపాల లాంటి స్వచ్ఛమైనదని మాతృభాష అని పాఠశాల, ప్రధానోపాధ్యాయుకడు జాన్ సుందర్ రావు అన్నారు. మండలంలోని కోమాల్ల ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంను పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ బహుభాషా తనాన్ని, భాష సాంస్కృతికి భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పొందేందుకు మాతృభాష దినోత్సవంను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది దీంతో 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జ రుపుకుంటున్నారని తెలిపారు. ప్రపంచంలో భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కోఎ భాషలో ప్రావీణ్యం సంపాదించిన ఆలోచించేది మాత్రం మాతృభాషనేనని కన్నతల్లిని మాతృభాషను ఎప్పటికి మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, సంతోష్ రెడ్డి, పుష్ప, సురేష్, దేవేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

# కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య ఎస్ ఐ రమేష్



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 21**

(అక్షరం న్యూస్) పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గూడెం గ్రామంలో కడుపునొప్పి భరించలేక గుర్తుతెలియని పురుగుల మందు తాగి తన మక్కా పెరటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకు విషయం తెలుసుకున్న పోత్కపల్లిఎస్ఐ దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని. సంఘటనపై తరలించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గూడెం గ్రామానికి చెందిన గూడ దామోదర్ వయసు 30 సంవత్సరాలు కొంతకాలంగా విపరీతంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడని కడుపు నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది ఏదో తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# ప్లాస్టిక్ నిషేధంపై చర్యలేవి?

## దుకాణాల్లో విచ్చలవిడిగా వినియోగం -షాపుల్లో తనిఖీలు చేపట్టని అధికారులు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -21(అక్షరం న్యూస్ )**

ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమా దకరమని వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు.ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికి వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథీన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హోల్‌సేల్ షాపులపై ఇంతవరకు అధికారులు దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. చిన్న కొట్టు నుంచి సూపర్‌మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్ర యాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసులు, ఇతర వస్తువులు విచ్చలవిడిగా వాడుతూనే ఉన్నారు. వీధి వ్యాపారులు, కూరగాయల విక్రయదారుల వద్ద, పలు వ్యాపార సంస్థలు, కిరాణా షాపుల నిర్వాహకులు, హొటళ్లు, మటన్, చికెన్ షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయిప్రజలు మార్కెట్లో ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసినా వాటిని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకెళు న్నారు. చివరకు టీ, కాఫీ పార్సిల్ కూడా ప్లాస్టిక్ కవర్లలోనే వాడుతున్నారు. అంటే మనం ప్లాస్టిక్‌ను ఏ స్థాయిలో వినియోగిస్తున్నామో అర్ధమవుతోంది.ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు దృష్టి పెట్టడంలేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయిగతం లో అవగాహన..ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్లాస్టిక్‌పై నిషేధంపై అవగాహన కల్పించారు. కొన్ని దుకాణాలకు వెళ్లి తనిఖీలు చేసి, 2018 చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడంతో పాటు జరిమానా విధించారు. ఆ కొద్ది రోజులు మాత్రమే ప్లాస్టిక్‌పై నిషేధం కొనసాగింది. ఆ తర్వాత అధికారులు తనిఖీ చేయకపోవడంతో దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను యథేచ్ఛగా వాడుతున్నారు.చికెన్, మటన్‌కు సైతం నాణ్యతలేని కవర్లను వినియోగిస్తున్నారు. 51 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగించాలని నిబంధన ఉన్నా ఏ ఒక్కరు పాటించడం లేదు. వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ అందుబాటులో లేకుండా నిబంధనలు కఠినతరం చేయడంతో పాటు వినియోగదారులు ఇళ్ల వద్ద నుంచే బ్యాగులను తీసుకొచ్చే విధంగా అధికారులు, ప్రజాపాలకులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గాడి పడుతున్న క్రమంలో.. గాడిన పడుతున్న క్రమంలో వదిలేశారు దీంతో పరిస్థితి మళ్లీ మొదటి కొచ్చింది నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు ఇష్టారాజ్యంగా వినియోములకు వచ్చాయి. కందకాలు ఖాళీ ప్రదేశాలు మురుగు కాలువల్లో చేరడంతో వాటిని తొలగించేందుకు పారిశుద్ధ సిబ్బంది ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు నిషేధిత కవ్వాలు వస్తువులను వినియోగించవద్దని అమ్మకాలు జరపకూడదని ఆదేశాలు అమలు కావడం లేదు ఫలితంగా పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రతి చిన్న అవసరానికి యదేచ్ఛగా వినియోగిస్తున్నారు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు బహిరంగంగానే విక్రయిస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ఏదో రికార్డుల కోసం అడపాదడప దాడులు చేయడమే తప్ప పూర్తిస్థాయిలో ఉక్కు పాదం మోపడం లేదని విమర్శలు ఉన్నాయి.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో అయిజ పట్టణంలోనిశ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెల్ఫ్ గవర్నమెంట్ డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అయిన వేళ వారు వారి ఉపాధ్యాయులను అనుకరిస్తూ పాఠాలు చెప్పడం విశేషం. విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్, హెడ్మాస్టర్ సుజాత విద్యార్థుల ను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. కలెక్టర్ పాత్రగా ఈశ్వరి, డీ.ఈ.వో అఖిల్, ఎం.ఈ.ఓ గా సృజన, కరస్పాండెంట్ గా ఇర్షాద్, హెడ్మాస్టర్ గా వైష్ణవి, ఉపాధ్యాయులుగా కేశవులు, ఐశ్వర్య,ఆఫ్రిన్, జోష్న, ఇందు, అమృత, కీర్తి, నానిరాఘవ, నితిన్, హర్షద్, బి.వినోద్, ఉదయ్, సంతోష్, విశ్వ సంకేత్, ప్రణయ్, నిఖిత, చందు, తనుజ, జుబేరియా, సౌమ్య, సంతోష్, విశ్వసంకేత్, బి.జస్వంత్, వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

# ఖమ్మం జిల్లా టాపర్ గా నిలిచిన గిరిజన ఆణిముత్యం.. ధర్మసోత్ మోక్షిత్ నాయక్....

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 21 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని రంగంబంజర్ గ్రామానికి చెందిన ధర్మసోత్.నాగేశ్వరరావు స్వాతి కుమారుడు. గిరిజన ఆణి ముత్యం అయినా మోక్షిత్ నాయక్. కల్లూరు సెంచరీ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈనెల 16వ తారీఖున ఇండియన్ బ్రిలియన్ ఒలంపిక్ యాడ్. మ్యాస్ పరీక్షలు ఖమ్మంలో జరిగినవి ఆ పరీక్షల్లో మోక్షిత్ నాయక్.50 మార్కులు గాను.44.మార్కులు సాధించి ఖమ్మం జిల్లా టాపర్ గా నిలిచాడు. రంగంబంజర్ గ్రామ పెద్దలు మోక్షిత్ నాయక్ ను ప్రత్యేకంగా గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఈసారి పరీక్షల్లోనూ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావాలని మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురై మహిళ మృతి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -21(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండలంలోని ఓ మహిళ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం రోజు చోటుచేసుకుంది.ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం అవునూరు గ్రామానికి చెందిన చిన్న అంజవ్వ (52) అనే మహిళ తన పెద్ద కూతురు భాగ్య వివాహం వచ్చే నెల 2వ తేదీన ఉండడం తో ఇంటి చుట్టూ ఉన్న చెత్త చేదారాలను సేకరించి తగలబెట్టే ప్రయత్నం చేసింది. ఈ ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మంటలు చేరేగి అంజవ్వకు తగలగా శరీరం మొత్తం కాలిపోవడంతో. కుటుంబ సభ్యులు ఆసుపత్రి కి తరలిస్తున్న క్రమంలో మృతి చెందింది. మృతురాలు భర్త బాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు

## 24 నుంచి చిలుకలయ్య గుడిలో

# ప్రవచన సప్తాహం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయరు స్వామి మంగళాశాసనములతో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల జీయరు స్వామి ద్వారా శ్రీ మద్భాగవత ప్రవచన సప్తాహ కార్యక్రమము ఎన్టీపీసీ వికాస తరంగిని శాఖ, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు సాయంత్రం శ్రీమద్భాగవత ఉపోద్ఘాతం మరియు ప్రతి నిత్యం తేదీ 25.02.2025 ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 5.00 గంటల నుండి 7.30 గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు.తేదీ 03.03.2025 రోజున ఉదయం 11.00 గంటలకు రుక్మిణీ కల్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు..

భాగవత సప్తాహ కార్యక్రమం చిలుకలయ్య గుడి, మేడిపెల్లి సెంటర్ ఎదురుగా ఉన్న లక్ష్మి కేశవ ఫంక్షన్ హాలులో జరుగును. భాగవత ప్రవచన కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందగలరు.

# యాసంగి పంటలకు సాగునీరు అందించాలి

**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:**



రైతులకు గోదావరి నీటిని విడుద ల చేసి యాసంగి పంటకు సాగు నీటిని అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం రెండవ మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. మేకల గట్టు, ఖిలాషా పురం పటేల్ చెరువులో నీరు లేక, బోర్లలో సైతం నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నా యని వారు తెలిపారు. వెంటనే గోదావరి జలాలు విడుదల చేసి ఖిలాషాపురం పటేల్ చెరువు, మేకల గట్టు చెరువు, ఎర్రగడ్డ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా, మంగళ్ బండ తండలోని చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఇటుకాల హనుమాజీ,రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య,మండల కార్యదర్శిగా సాధన అశోక్ ను ఎన్నుకోగా మొత్తం 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ,సాదం అశోక్, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రికామ్ లేకుండా కాల్స్... ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంతో ఓటర్లకుచుక్కలు...




**ఉదయం నుంచి రాత్రి దాకా... పదేపదే వాయిస్ కాల్స్ మెసేజ్**

**పోలింగ్ దగ్గర పడుతుండడంతో స్పీడ్ పెంచిన అభ్యర్థులు**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -21(అక్షరం న్యూస్ )**

హలో నేను మీ గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు నాకే వేయండి బ్యాలెట్ పేపర్లో నా నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అంటూ రోజు ఉదయం నుంచి రాత్రి దాకా పదుల సంఖ్యలో గ్రాడ్యుయేట్ టీచర్ ఓటర్లకు కాల్స్ మెసేజ్ లు వస్తున్నాయి. దీంతో పోటీ చేస్తున్న అభ్యర్థుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ వల్ల ఓటర్లకు చుక్కలు కనిపిస్తున్నాయి..కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జిల్లాలో ఊపందుకున్నది. పోటాపోటీగా అభ్యర్థులు ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వాయిస్ మెస్సేజ్‌లు, ఎస్ఎంఎస్‌లతోనూ ప్రచారం.. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం జిల్లాలకు విస్తరించి ఉండడంతో అభ్యర్థులకు నేరుగా ఓటర్లను కలిసే పరిస్థితి లేకపోవడంతో వారి సెల్ నంబర్లు సేకరించి వాయిస్ మెస్సేజ్‌లు, ఎస్ఎంఎస్ లను పంపిస్తున్నారు. ఒక్కో అభ్యర్థి కనీసం రెండు సార్లయినా వాయిస్ మెస్సేజ్‌ల ద్వారా తమ పేరు చెప్పుకుంటూ బ్యాలెట్ పేపర్‌లో తమ సీరియల్ నంబర్ చెబుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థి స్తున్నారుమరికొందరు అభ్యర్థులు ఓటర్లకు వారి సెల్ ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు పంపిస్తున్నారు. ఈ ఎస్ఎం ఎస్‌ల్లో ఓటరు పేరు, పోలింగ్ స్టేషన్ నంబర్, చిరు నామాతో పాటు అక్కడి జాబితాలో ఓటరు సీరియల్ నంబర్, పోలింగ్ తేదీని పేర్కొంటున్నారు. అలాగే ఎక్క డికక్కడే వాట్సప్ గ్రూపులను సైతం ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు పోటాపోటీగా, రసవత్తరంగా జరుగుతున్నాయి.సోషల్ మీడియా పై ఎక్కువ ఫోకస్ హలో.. నేను మీ పట్టభద్రుల ఎన్నిక అభ్యర్థిని..” హడలిపోతున్న పట్టభద్రులు..!ఎన్నికలప్రచారం 4 రోజులే ఉండడంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వినూత్న రీతిలో అభ్యర్థులు నేరుగా ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఫోన్ మోగిందంటే చాలు, భయపడే పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా సోషల్ మీడియాతో క్యాంపెయిన్ పై పై ఫోకస్ పెట్టారు ఓటర్లకు వాట్సాప్ ఇన్ స్టాగ్రామ్ పేస్ బుక్ ద్వారానే కాకుండా నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి ఇలా వస్తుండడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారుబయట హంగామా ప్రచారాలు లేకున్నా బయట హంగామా ప్రచారాలు లేకున్నా సెల్‌ఫోన్లతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా కొందరు రికార్డింగ్



కాల్స్ చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది ఓటర్లను కలిసేందుకు అభ్యర్థులు ఈ తరహా ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి మూడు, నాలుగు రకాలుగా ప్రచార కాల్స్ చేస్తున్నారు. తమ పనుల్లో నిమగ్నమైన సమయాల్లో ఈ ఫోన్ కాల్స్ ఓటర్లను విసిగిస్తున్నాయి. కొన్ని కాల్స్ నిమిషం నిడివి ఉన్నవి కాగా, మారికొన్ని 30-40 సెకండ్ల నిడివి గల రికార్డెడ్ కాల్స్ చేస్తున్నారుమొత్తం మీద ఈ ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు.. పోలింగ్ జరిగే 27వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారుద.

### పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రసన్న

# హరికృష్ణను గెలిపిద్దాం

### మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్ గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 21అక్షరం న్యూస్:** కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ ను పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగస్తుల సమస్యల గళం చట్ట సభల్లో వినిపించడం కోసం తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికల సమరంలో ఉన్నారని గౌడ జాతి ముద్దు బిడ్డ ప్రసన్న హరికృష్ణ కి సర్వాయి పాపన్న మొకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు జిల్లాలోని ప్రతి గౌడబిడ్డ ప్రసన్న హరికృష్ణ గెలుపు నినాదాన్ని జిల్లాలోని నలుమూలలకు వ్యాపింపజేసి ఓ సంకల్పదీక్షతో ముందుకు వస్తున్న మన జాతి బిడ్డ హరికృష్ణ అన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేద్దాం అన్నారు ఈ ఎన్నికల రణరంగంలో తను కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతలతో,అగర్భ శ్రీమంతులతో తలపడుతున్నాడు సామాన్య కుటుంబం నుండి వచ్చిన మన ఇంటి బిడ్డ ప్రసన్న హరికృష్ణ గౌడ్ కి ఈ ఎన్నికల్లో ఓటువేసి చట్టసభ లోకి పంపి సర్దార్ సర్వాయి పాపన్న పౌరుషాన్ని మన ఐక్యత ను చాటుకుందామని ఈ సందర్భంగా తెలియజేశారు

## -శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా

**-సత్తాచాటిన అయిజ సుల్తాన్ హీరోగా నిలిచిన అయిజ పోటెల్ సుల్తాన్**

**-పొట్టేళ్ల పోటిల బహుమతులు అందజేసిన**

**-రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్ షావలి ఆచారి**

**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జాతీయ స్థాయి పొట్టేళ్లపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 20 పొట్టేళ్లు పోటీలో పాల్గొన్నాయి. ఈ పొట్టేళ్లు పోటిలు రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షవలి అచారి, అయిజ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి అయిజ పట్టణానికి చెందిన డల్ల నరసింహులు సుల్తానా పొట్టేళు కి 50016/- రూపాయలు రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్ష వలి అచారి, అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా లీగల్ సేల్ అధ్యక్షుడు ఇ.సురేష్ గౌడ్ అందించారు. రెండవ బహుమతి హైదరాబాద్ కు చెందిన రాజావలి కిల్లర్ గ్రూప్ వారికి 35016/- రూపాయలు అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్, దుర్గ ఎలక్రికల్స్ ఉత్తం సింగ్ అందజేశారు. మూడవ బహుమతి 20016/- వేల రూపాయలు యం జే గ్రూప్ హైదరాబాద్ కు చెందిన వారికి కీ.శే. రాజోలి విజయ్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుమారుడు సిఐ అర్.రఘునాథ్ అందజేశారు. నాలుగవ బహుమతి 10016/- రూపాయలు టీంబర్ డిపో, ప్లేవుడ్ అండ్ హర్డ్ వేర్ రవి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,రైతులు, మహిళలు అయిజ పట్టణ, మండల ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# జిఎంకు ఘన సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:**

ఆర్జీ 3 డివిజన్ అడ్రియాల ప్రాజెక్ట్ కు నూతనముగా జనరల్ మేనేజర్ గా నియమితులైన కోలిపాక నాగేశ్వరరావు ని 2010 నుండి 2018 వరకు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహించి వివిధ ఏరియాలకు బదిలీ అయినా ఓవర్ మీన్స్ శుక్రవారం అడ్రియాల సీఎం కార్యాలయంలో జిఎంని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. హెడ్ ఓవర్మెన్స్ బత్తుల రమేష్, మోత్కూరి సాంబయ్య, మార్త వీరన్న, ఆసం శంకర్, సీనియర్ అండర్ మేనేజర్ ఇప్పలపల్లి మధుకర్, ఏ ఎల్ పి అధికారులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేల పై అనర్హతతో తెలంగాణలో ఉప ఎన్నికలు తథ్యం



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్

### బీజేపీ 7సీట్లు గెలవడం ఖాయమన్న బండి సంజయ్

### ఎల్ ఆర్ ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడి చేసిన కాంగ్రెస్

### ఉచితమని చెప్పి డబ్బులు వసూలు చేస్తారా రేవంత్ పై బండి సంజయ్ ఆగ్రహం

పార్టీలు మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో ఉప ఎన్నికలు ఖాయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ జోశ్యం చెప్పారు ఉప ఎన్నికల్లో 7 సీట్లు బీజేపీ గెలవడం ఖాయమన్నారు ముస్లింలను బీసీలలో కలపడంపై బండి సంజయ్ అభ్యంతరం తెలిపారు బీసీ కులగణనపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యమన్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగిన 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు మరో మలుపుకు నాంది అవుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య తో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ ఉపాధ్యాయులు జీతభత్యాలు, సమస్యల పరిష్కారం కోసం అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలని బండి సంజయ్ అన్నారు ఎల్ఆర్ఎస్ స్కీమ్ తో తెలంగాణ ప్రభుత్వం 50 వేల కోట్ల దోపిడీకి సిద్ధమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు ఎన్నికల సమయంలో ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించిన ఆడియో వీడియోలను మీడియాకు విడుదల చేశారు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. బర్త్ డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అన్నారు కేంద్ర బడ్జెట్ పై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలన్నారు మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి బీజేపీ పోరాటాలకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచారన్నారు. 4000 పింఛన్ ఏమైందని, కల్యాణ లక్ష్మితో తులం బంగారం ఎప్పుడూ ఇస్తారని ఆడబిడ్డలందరికీ నెలకు 2500 ఎప్పటినుండి అందిస్తారని ప్రశ్నించారు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుంది అన్నారు. రైతు భరోసా అమలు చేయడం లేదన్నారు నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన బిజెపి పోరాటాలు చేసి లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్ళినాడు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎక్కడికి పోయారన్నారు. ఈరోజు పెద్ద పెద్ద మాటలు మాట్లాడే సీఎం తో పాటు మంత్రులు ఆరోజు ఎందుకు నిరసన కార్యక్రమాలు పాల్గొనలేదన్నారు ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అలజపూర్ శ్రీనివాస్ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బీజేపీ టీచర్ గాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




**...రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**లిలిఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా**

**లిలిడిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు**

**లిలిఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**లిలిపోలింగ్ కేంద్రాల వద్ద సిసి కేమేరా లేదా వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు**

**లిఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-21 అక్షరం న్యూస్**

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తోలి కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు కరీంనగర్ తో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు . పోలింగ్ ముగిసిన తర్వాత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ సామాగ్రి కరీంనగర్ కు తరలించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్. డి. సి. శ్రీరాములు, కలెక్టరేట్ సూపరెండెంట్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను వినియోగించుకోండి...

**10వ తరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎల్ నవీన్ జ్యోతి విజ్ఞప్తి..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 21 (అక్షరంన్యూస్)

వైరా పట్నంలోని ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పాస్ అయ్యే విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోరారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గోడపత్రికను ఆవిష్కరిస్తూ, మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో చదివే విద్యార్థిని ,విద్యార్థులకు పదో తరగతి హాల్ టికెట్ ను భద్రపరిచే ఒక కవర్ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ,అదేవిధంగా కళాశాల పరిధిలోని అన్ని హైస్కూల్లో కూడా తమ కళాశాల తరఫునుంచి అధ్యాపకులు వెళ్లి కళాశాల లో కోర్సులు వివరాలు తెలియజేశారని తెలిపారు .తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీసీ, సీఈసీ,హెచ్ఈసి,( ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియ) మరియు వృత్తి విద్య కోర్సులు లోఏఈటి ,ఎం.ఈ కోర్సులు ఉన్నాయని తెలుపుతూ, తమ కళాశాలలో అంకితభావం గల టీచింగ్, నాన్ -టీచింగ్ స్టాఫ్ ఉన్నారని ,పదో తరగతి చదివే విద్యార్థిని ,విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ తో ఉత్తీర్ణత కావాలని తమ కళాశాల నుంచి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ ,నాన్- టీచింగ్ సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ..

- పెనుబల్లి మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పర్యటన..
- ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)

పెనుబల్లి, శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎడ్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ పునర్ ప్రారంభం




ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్)

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు శుభవార్త తెలిపింది ఈనెల 16 నుంచి రద్దయిన సికింద్రాబాద్ టు కాగజ్నగర్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ తాత్కాలికంగా నిలిపివేశారు మళ్లీ శుక్రవారం 21 నుండి భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ ను పునరుద్ధరించారు భాగ్యనగర్ సేవలను ప్రయాణిక ప్రజలంతా వినియోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసిన డా. కె. వెంకట నారాయణ.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)

శుక్రవారం జిల్లా పశు సంవర్థక శాఖ అధికారిగా బాధ్యతల స్వీకరణ అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసిన డా. కె. వెంకట నారాయణ.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన...
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

ియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**58 మంది యువకులు రక్తదానం**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:

లింగాల గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగామండలంలోని పార్టీ శ్రేణులు, యువకులు మొత్తంగా 58 మంది రక్తదానం చేశారు,అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లను పంపిణి జేశారుగుడి వంశీధర్ రెడ్డిని ఉద్దేశించి పార్టీ శ్రేణులు మాట్లాడుతూనిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ప్రియతమ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి అన్నారు, నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో మండలంలో ప్రధాన సమస్య ఉన్న అశ్వరావు పల్లి కుడి కాలువ మరియు జనగామ- జీడికల్ కు వెళ్లే బీటీ రోడ్డు పనుల మంజూరుకై కృషిచేసి ఈ ప్రాంత ప్రజల మన్నెలను పొందాడు, పార్టీ కార్యకర్తలను శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వపరంగా ఆర్థికంగా కష్టకాలంలో ఆదుకున్నటువంటి నేతగా జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జీడికల్ ఆలయ దేవస్థానం చైర్మన్ శ్రీ ఏలే మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుట్ల ప్రవీణ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చౌదరిపల్లి విజయభాస్కర్ మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ గారు, మాజీ సర్పంచ్ దూసరి గణపతి మాజీ ఎంపీటీసీలు గవ్వల మల్లేశం, ఉప్పల మధు, తాటిపాముల రమేష్, దామెర నాగరాజు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బుసిగంపల ఆంజనేయులు చిటికుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి దశలో తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే కఠిన చర్యలు..
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి.
- ప్రతి మండలంలో ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్వహించిన
- శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రతి దశలో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల మండల, గ్రామ పంచాయితీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పులు తీసుకొని రావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఇళ్లు అందేలా చూడాలని, అలాగే వీటి నిర్మాణంపై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరోసారి వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని, ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కాగా రికార్డులలో ఉంటాయని, అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారు, జాగా ఇండ్లు రెండు లేని వారు, ఆర్.సి.సి. రూఫ్ తో ఉన్నవారు వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

అత్యంత పేదలకు, ఇండ్లు లేని, స్వంత స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇండ్లు అందించడం జరుగుతుందని న్నారు. ప్రజలతో మాట్లాడే సమయంలో అధికారులు ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియపర్చాలన్నారు.

భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు మనం తోడ్పాటు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటారాక్ట్ అవుతూ, ప్రతి దశ నిర్మాణంలో సామాగ్రి ధరలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

పేదలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణం 5 లక్షలు దాటితే పూర్తి చేయడం లబ్ధిదారులకు కష్టం అవుతుందని, ప్రతి దశలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇండ్లు ఎలా కట్టాలో సలహాలు, సూచనలు అందజేయాలని, ఇండ్లు నాణ్యతగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ చేయాలని, రెండు వారాలలో ఇంటి బేస్మెంట్ పనులు పూర్తి అయ్యేలా చూడాలని, బేస్మెంట్ పూర్తయితే లక్ష రూపాయలు విడుదల అవుతాయని అన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మొదటి విడత ప్రభుత్వ సహాయం వచ్చే వరకు పెట్టుబడి లేని లబ్ధిదారులకు స్వశక్తి మహిళా సంఘాల రుణాలు అందించడానికి గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన అధికారులతో మండల స్థాయిలో మేస్త్రీలకు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణంపై శిక్షణ అందిస్తామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తున్నామని, అది ఎలా కడ్తున్నారో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సోమవారం పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించాలని అన్నారు.

సొంత ఇల్లు ఉంటే ప్రజలకు ధైర్యం పెరుగుతుందని, వ్యాపారాలు పెరుగుతాయని, ఆడపిల్లలను చదివిస్తారని, కుటుంబాలలో మంచి మార్పులు వస్తాయని, పేదవాని ఇంటి కల సాకారం చేసే అవకాశం మనకు వచ్చిందని, ఈ అద్భుత అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ శిక్షణా సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతల విద్యుత్ పాపాలు !



ఫిబ్రవరి/ 21 (అక్షరంన్యూస్)

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు

తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది

**మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు**

విజయవాడ,ఫిబ్రవరి21(అక్షరంన్యూస్)

ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పంచాయతీలకోసం కొనుగోలు చేసిన మోటర్లు, పంపుసెట్లు మాయం చేశారని.... వీటిని రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు చాలా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోందన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా**

**ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం**

**నారాయణపేట జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

నారాయణపేట,ఫిబ్రవరి21(అక్షరంన్యూస్)

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు. తొలుత ప్రతి జిల్లాలో ఒక చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి..



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు, 160 వాగ్దానాలు, 420 హామీలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన.... కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి..

కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం

అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది ...

పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

పోటీ చేసిన బిజెపి అభ్యర్థిని గెలిపించాలని బిజెపి జాతీయ నాయకుడు తమిళనాడు కర్ణాటక ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు, 160 వాగ్దానాలు, 420 హామీలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, కొవ్వూరి నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నంబూరు రామలింగేశ్వరరావు, మండలాధ్యక్షుడు ఎ. వెంకటకృష్ణ, పాల్గొన్నారు.

## నాలాల విస్తరణకు రాజకీయ గ్రహణం?

**భారీ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న స్వార్థం**

హైదరాబాద్,ఫిబ్రవరి21( (అక్షరంన్యూస్)

రాజధానికి పెనుముప్పుగా పరిణమించిన నాలాల విస్తరణకు కొంతమంది ప్రజాప్రతినిధులే అడ్డంకిగా తయారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద నాలాలను విస్తరించడం వల్ల నగరంలో ఎంత వర్షం పడినా ఒక్క ప్రాంతానికీ ముంపు ముప్పు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇటీవల హైడ్రా చర్యలను ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే.

దీనికి అనుగుణంగా సర్వే పూర్తయినా ఇంతవరకు విస్తరణ పనులు మొదలు కాలేదు. ఆక్రమణలతో ప్రవాహ సామర్థ్యం తగ్గి వర్షాకాలంలో ఆ నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి కొందరు అడ్డు తగలడంతో ముంపు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నారు. ఫలితంగా ఆస్తి నష్టంతోపాటు అనేకమంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నాలాల వ్యవస్థను గాడిలో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా నాలాల ఆక్రమణలపై సర్వేకు ఆదేశించారు. నాలాలను చాలా వరకు విస్తరిస్తే భవిష్యత్తులో ముంపు ఇబ్బంది ఉండదన్న భావనలో అధికారులకు తగు సూచనలు చేసి ప్రణాళికలు రూపొందించారు. వచ్చే వర్షాకాలం నాటికైనా కొన్ని నాలాలపై ఆక్రమణలను తొలగించి విస్తరించపోతే మళ్లీ నగరానికి ముంపు ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే నగరంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు పది అడుగుల మేర విస్తరిస్తే వేలాది ఆక్రమణలను తొలగించాల్సి వస్తుందని, అదే జరిగితే ఆమక్రణదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఆక్రమణలు తొలగించకుండా నాలాలు విస్తరించకుండా ప్రస్తుతమున్న నాలాల్లో లోతుగా పూడిక తీస్తే సరిపోతుందని వీరి వాదనగా ఉంది. ఆక్రమణల తొలగింపు మొదలుపెడితే ప్రజల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని వీరు భయపడుతున్నారు. అందుకే విస్తరణకు మోకాలడ్డు తున్నారు. ప్రజాప్రతినిధులు ఒత్తిడితో నాలాల ఆక్రమణ తొలగింపు విస్తరణ వేగంగా ముందుకు వెళ్లడం లేదు. ఎలాగూ నిధులు సమస్య ఉంది కాబట్టి నాలాల్లో పూడిక తొలగింపుపైనే మహానగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలాలపై దాదాపు 12 వేల వరకు ఆక్రమణలు ఉన్నాయని తేల్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఉన్న కాలువలన్నీ మురుగు నాలాలుగా మారిపోయాయి. గతంలో వర్షాకాలంలో నిజాంపేట, బాచుపల్లి, బండారి లేఅవుట్, నాచారం, ఆల్విన్ కాలనీ తదితర అనేక ప్రాంతాలు ముంపు నీటిలో చిక్కుకున్నాయి. వీటిని ఎంతమేర విస్తరించాలన్న దానిపైనా సర్వేలో గుర్తించి అందుకు అనుగుణంగా మార్కింగ్ చేశారు. ప్రస్తుతం నగరంలో పడే వర్షం నీటినీ పరిగణనలోకి తీసుకుని ఈ నాలాలను కనీసం పది అడుగుల మేర అదనంగా విస్తరించాల్సిందేనని నిపుణులు తేల్చి చెప్పారు. లేని పక్షంలో భారీ వర్షాలొస్తే అనేక కాలనీలు ముంపు నీటిలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు.

## తాజ్ బంజారాకు జిహెచ్‌ఎంసి షాక్

**పన్ను కట్టనందకు హోటల్ సీజ్**

హైదరాబాద్,ఫిబ్రవరి 21 హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్‌ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్‌ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్‌ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు.

# చిత్రోదయం

## అంజనాదేవికి ఏమీ కాలేదు

**సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన**



మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.

## మేనల్లుడు హీరోగా ధనుష్ దర్శకత్వం

**జాబిలమ్మ నీకు అంతకోపమా..బాగుందన్న నటి కీర్తి**




హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

## హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷-లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.

## చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది: సందీప్ కిషన్



మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్ట్‌ల వల్ల నా డేట్స్ సర్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్‌లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.

## విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్

- **దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు**
- **ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప**
- **మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్ అని, దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడని కొనియాడాడు. సచిన్ టెండూల్కర్ తనకు రోల్ మోడల్ అని చెప్పిన సెహ్వాగ్.. ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ విధించిన 229 పరుగుల లక్ష్యాన్ని 46.3 ఓవర్లలోనే పూర్తి చేసింది. అయితే ఈ లక్ష్యాన్ని టీమిండియా 35 ఓవర్లలోనే పూర్తి చేస్తుందని భావించానని సెహ్వాగ్ తెలిపాడు. ఈ టార్గెట్ ఛేజింగ్ విషయంలో ఏ మాత్రం కంగారు పడలేదని తెలిపాడు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ప్రతీ ఆటగాడి ఫేవరేట్, నా రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. అతనితో కలిసి మైదానంలో అడుగుపెడుతుంటే సింహంతో అడవిలోకి వెళ్తున్నట్లు ఉండేది. ప్రతీ ఒక్కరు సచిన్‌ను చూసేవారు. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, లక్ష్య ఛేధనలో మాత్రం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అంటే మాత్రం నేను కోహ్లీవైపే మొగ్గు చూపిస్తాను. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లీ చాలా మారిపోయాడు. ముఖ్యంగా అతని ఫిట్‌నెస్, ఆటలో నిలకడ అద్భుతం. దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు.భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏ దేశలో కంగారు పడలేదు. ఎందుకంటే ప్రత్యర్థి బంగ్లాదేశ్. నేను ఆడే సమయంలోనే బంగ్లాదేశ్‌ను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు ఎలా టెన్షన్ పడుతాను. అసాధారణ ప్రదర్శన చేయడానికి బంగ్లాదేశ్ ఏమైనా పాకిస్థానా? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయినా సరే ఇబ్బందేమి లేదు. అయితే చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. రోహిత్, విరాట్, శ్రేయస్ అయ్యర్‌లో ఒకరు క్రీజులో ఉండుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది.'అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.

# క్రీడోదయం

## మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఓటిటిలోకి వస్తోన్న ఎమర్జెన్సీ




కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమ్జ్గం÷న్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ప్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయీగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.

# ఐపీఎల్‌లో ఆడాలని ఉంది

### ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం



గాయం నుంచి త్వరగా కోలుకొని 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్?) కల్లా అందుబాటులోకి రావాలని ఉందంటూ ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు. చీలమండ గాయం కారణంగా 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన కమిన్స్ ప్రస్తుతం నెమ్మదిగా కోలుకుంటున్నాడు. దీంతో తన టైమ్?ను ఇప్పుడు ఈ సమయాన్ని రికవరీ కోసం అలాగే ఫ్యామిలీతో గడిపేందుకు ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నాడు. ఈ బ్రేక్‌ని రాబోతున్న కీలక టోర్నీలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఐపీఎల్‌కి ముందు పూర్తిగా కోలుకునేందుకు లభించిన అవకాశంగా భావిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కమిన్స్ సహా ఫాస్ట్ బౌలర్ హేజిల్‌వుడ్, ఆల్-రౌండర్లు మార్కస్ స్టొయినస్, మిచెల్ మార్ష్ వంటి కీలక ఆటగాళ్లను కోల్పోయింది. కమిన్స్ స్థానంలో వైస్ కెప్టెన్ స్టీవెన్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇటీవల పాట్ కమిన్స్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఇది నాకు ఓ అద్భుతమైన నెల. ట్రైనింగ్ లేదా రాబోయే పర్యటన గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎలాంటి ఆలోచనలు లేకుండా పూర్తిగా ఫ్యామిలీతో సమయం గడపడం నిజంగా ప్రత్యేకమైంది. వచ్చే వారం నుంచి బౌలింగ్ చేయడం ప్రారంభించాలి. క్రమంగా కోలుకుని ఐపీఎల్‌కి సిద్ధంగా ఉండాలి.' అని చెప్పాడు. మొదట ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన ఆస్ట్రేలియా టీమ్‌లో కమిన్స్ ఉన్నాడు. తర్వాత అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు తీరకపోవడంతో పక్కన పెట్టారు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత అతడు గాయపడ్డాడు. అతడి కెప్టెన్సీలో 2025 జనవరిలో ఆస్ట్రేలియా భారత్‌పై 3-1 తేడాతో టెస్ట్ సిరీస్ గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 22న లాహోర్‌లో ఆడుతుంది. గ్రూప్ బీలోని మరో జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతుంది. ఈ తరుణంలో కమిన్స్ ఇంకా రికవరీలోనే ఉన్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రానుండటంతో కమిన్స్ రికవరీకి క్రికెట్ ఆస్ట్రేలియా తగినంత సమయం ఇవ్వాలని భావించింది..

## గంగూలీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

### దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు ప్రమాదం

టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం రాత్రి ఆయన బుర్ద్వాన్ వెళ్తుండగా, దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కారు ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదంలో గంగూలీకి ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఓ ఈవెంట్?కు హాజరయ్యేందుకు గంగూలీ బుర్ద్వాన్? వెళ్తున్నారు. హైవేపై ఆయన ప్రయాణిస్తున్న ఈ క్రమంలో ఓ ట్రక్కు అడ్డు రావడం వల్ల ఆయన సడెన్ బ్రేకులు వేయాల్సి వచ్చింది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొడుతూ గంగూలీ కారును బలంగా తాకాయి. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారెవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కానీ, కారు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో వర్షం కురిసినట్లు తెలిసింది.

## జింబాబ్వే, ఐర్లాండ్‌లతో పోటీ పడండి

### పాక్ జట్టుకు మాజీల చురుకలు

తాజాగా స్వదేశంలో ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీని ఘోర పరాజయంతో ప్రారంభించింది పాకిస్థాన్ జట్టు. న్యూజిలాండ్?తో జరిగిన తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో ఇప్పుడు పాక్ జట్టుపై ఆ దేశ మాజీ క్రికెటర్ల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా పాక్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ ఆ జట్టు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జింబాబ్వే-ఐర్లాండ్‌తో సిరీసుల్లో ఆడుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అక్కడ గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీలోకి రావాలంటూ చురకలంటించాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్థాన్ వైదొలగాలి. జింబాబ్వే, ఐర్లాండ్‌ల మధ్య జరగనున్న సిరీస్‌లో పోటీపడాలి. అక్కడ గెలిచాక మా టీమ్?కు ఛాంపియన్స్ ట్రోఫీలో పోటీపడే అర్హత ఉన్నట్లు. అయితే నేను ఇలా అనడానికి ఓ కారణం ఉంది. మా టీమ్? ఆటతీరు ఇలానే ఉంది. గత ఆరేడేళ్ల నుంచి మా జట్టు క్రికెట్ స్టాండర్డ్స్? అతి ఘోరంగా పడిపోయాయి" అని కమ్రాన్ అక్మల్ అన్నాడు. "పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కివీస్ నిలకడైన ఆటతీరును కనబరిచింది. మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ ఆ జట్టు బ్యాటర్లు పరుగులు సాధించారు. తొలుత నెమ్మదిగా ఆడి మ్యాచ్ తమ కంట్రోల్?లోకి వచ్చిందని భావించాక మళ్లీ దూకుడు పెంచారు. పరిణితి చెందిన జట్టు చేసే పని కూడా అదే. కనీసం కివీస్‌ను చూసైనా సరే పాక్ నేర్చుకోవాలి. టామ్ లేథమ్, విల్ యంగ్ నిలకడగా ఆడి సెంచరీ సాధించారు" అంటూ కమ్రాన్ అక్మల్ పేర్కొన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, బుధవారం కివీస్?తో జరిగిన మ్యాచ్?లో 60 పరుగుల తేడాతో ఓడింది. 321 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 47.2 ఓవర్లలో 260 స్కోర్?కు ఆలౌట్ అయ్యింది. కుష్?దీల్ షా (69 పరుగులు, 49 బంతుల్లో), బాబార్ అజామ్ (64 పరుగులు, 90 బంతుల్లో) హాఫ్ సెంచరీలు సాధించగా, సల్మాన్ అఘ (42 పరుగులు) ఆకట్టుకున్నాడు. కివీస్ బౌలర్లలో శాంట్నర్, ఓ రూర్కీ చెరో 3, హెన్రీ 2, బ్రెస్?వెల్, స్మిత్ తలో 1 దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 320-5 పరుగుల చేసింది.

# గుజరాత్, కేరళ సెమీఫైనల్‌లో వివాదాస్పద అవుట్



కేరళ క్రికెట్ జట్టు 2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించడం ద్వారా కొత్త చరిత్ర సృష్టించింది. కేరళ రంజీ ఫైనల్‌లోకి ప్రవేశించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది ఆ జట్టు. సెమీ-ఫైనల్స్‌లో కేరళ గుజరాత్‌తో హోరాహోరీగా తలపడి డ్రా చేసుకుంది. కానీ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఉన్నందున కేరళను ఫైనల్‌కు పంపించారు. గుజరాత్ చివరి వికెట్ విషయంలో భారీ వివాదం చెలరేగింది. దీంతో ఈ మ్యాచ్ హాట్ టాపిక్ అయింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ 457 పరుగులు చేసింది. కేరళ తరఫున మహ్మద్ అజారుద్దీన్ 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. 458 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 9 వికెట్ల నష్టానికి 455 పరుగులు చేసింది. అప్పుడు మూడు పరుగులు చేస్తే గుజరాత్ గెలుస్తుంది ఒక వికెట్ తీస్తే కేరళ విజయం సాధిస్తుంది. ఇక్కడ రంజీ ట్రోఫీలో మ్యాచ్ డ్రా అయితే, మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టు గెలుస్తుంది. గుజరాత్ కేరళపై కనీసం ఒక పరుగు ఆధిక్యం పొందేలా చూసుకోవాలి. కానీ గుజరాత్ స్కోరు 455/9గా ఉన్నప్పుడు నాగవాస్వాలా క్రీజులో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతను షాట్ కొట్టాడు. బంతి 'సిల్లీ మిడ్-ఆన్'లో ఉన్న ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి పైకి లేచింది. గాల్లో ఉన్న బంతిని మరోవైపు ఉన్న సచిన్ బేబీ క్యాచ్ పట్టాడు. బంతి గాల్లో ల్యాండ్ కాలేదు కాబట్టి కేరళ ఆటగాళ్లు క్యాచ్ అవుట్ కోసం గట్టిగా అప్పీల్ చేశారు. నాగ్‌వాస్వాలా అవుట్ అయినట్టు అంపైర్ కూడా ప్రకటించేశాడు. దీంతో గుజరాత్ 455 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కేరళకు తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ ఆధిక్యం ఆధారంగా, కేరళ ఫైనల్‌లోకి ప్రవేశించగలిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2017 సంవత్సరంలో ఒక కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం బంతి ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి క్యాచ్ పట్టినా రన్ అవుట్ చేసినా అది అవుట్‌గాని చూస్తారు. ఈ రూల్ ప్రకారం కేరళ జట్టు 74 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కేరళ క్రికెట్ జట్టు 1950 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు తొలిసారి ఫైనల్‌లో ఆడబోతోంది.

## హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్‌పై గిల్ చేసిన ఈ సెంచరీలో 2 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. గిల్ చేసిన ఈ సెంచరీలో కేఎల్ రాహుల్ పాత్ర చాలా ఎక్కువ ఉందని సోషల్ మీడియాలో అభిమానులు కితాబు ఇస్తున్నారు.
గిల్ తన సెంచరీ పూర్తి చేయడానికి తన అర్ధ సెంచరీని రాహుల్ త్యాగం చేశాడు. ఒక వేళ రాహుల్ ఔటై ఉంటే హార్దిక్ పాండ్యా వచ్చే వాడని అతను పెద్ద షాట్లు ఆడేవాడని ట్రోల్ చేస్తున్నారు. హార్దిక్ వచ్చి ఉంటే మాత్రం గిల్ సెంచరీ గురించి మర్చిపోవాల్సిందనంటూ సెటైర్లు వేస్తున్నారు. 229 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు రోహిత్ శర్మ, గిల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించారు. ఈ జోడీ జోరు మీద ఉన్న టైంలో రోహిత్ వికెట్ పడింది. ఆ తర్వాత మ్యాచ్ కాస్త నెమ్మదించింది. ఇలా 144 పరుగుల వద్ద నాల్గు వికెట్లను కోల్పోయింది టీమిండియా. ఒకవైపు వికెట్లు పడుతుంటే గిల్ మాత్రం ఏకాగ్రతతో ఆడుతూ వచ్చాడు. తర్వాత అతనికి కెఎల్ రాహుల్ మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో ఇద్దరూ కలిసి జట్టును విజయపథంలోకి తీసుకెళ్లారు. రాహుల్ 47 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కెఎల్ రాహుల్ తన అర్ధ సెంచరీ గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సెంచరీ పూర్తి చేసేలా సహకారం అందించాడు ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులు రాసుకొస్తున్నారు. రాహుల్ ఔట్ అయ్యి, హార్దిక్ పాండ్యా మైదానంలోకి వచ్చి ఉంటే దూకుడుగా ఆడేవాడని గుర్తు చేస్తున్నారు. ఈ దూకుడుతో గిల్ సెంచరీ కోల్పోవాల్సి వచ్చేదని అంటున్నారు. "2023 ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కోహ్లీ సెంచరీకి రాహుల్ సహకరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు అభిమానులు. అప్పుడు కూడా తన అర్ధ సెంచరీ గురించి కెఎల్ రాహుల్ పట్టించుకోలేదు ఇప్పుడు కూడా అదే చేశాడని అంటున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609